# జేబుదొంగ వేదాంతం ★

బు లు సు గు రు ప్ర కా ష్

"పదహారుగురు మాత్రమే కూర్చుందుటకు—" అనే ఆ బుల్లి మూడవతరగతి కంపార్టుమెంటులో నేను కూర్చున్నా. నాకెదురుగా ఇద్దరంటే ఇద్దరే వ్యక్తులు కూర్చున్నారు. మొదటి వ్యక్తిమాత్రం నన్ను చూసీచూడ్డంతోనే ఆకర్షించాడు చక్కని పేంటూ, పేంటులో షర్టూ దోపు కొనికాలికి బూటుకూడా తొడుక్కుని టిప్ టాప్ గా చేతిరుమాలు తీసి, మొహానికి చెమటపట్టక పోయినా తుడుచుకుంటున్నాడు. గాలివల్ల జుత్తు ఫాలభాగంపై పడుతుంటే, జుత్తును మీదికెత్తుకుంటున్నాడు నల్లని చలువ కళ్ళద్దాలుకూడా తాను అలంకరించుకున్న సరుకుల్లో ఒకటి ఆ కళ్ళద్దాలు తీస్తూ తన కళ్ళను నలుముకుంటూ, మళ్ళీ కళ్ళద్దాలు ధరిస్తూ ప్రవర్తిస్తున్నాడు

ఇక రెండోవ్యక్తి ఒకమోస్తరుగా ముదుసలి అని చెప్పకతప్పదు. అతనిసంగతి చెప్పాలంటే మొదటివ్యక్తికంతా వ్యతిరేకం, చాలా బిద్దకిష్టులా ఉన్నాడు పైమీద వోణీ వేసుకుని కునుకుపాట్లు పడుతున్నట్లున్నాడు తన గెడ్డాం క్రింద రెండు కన్నీటిబిందువుల మరకలున్నాయ్. ఎందుకో నా కర్థంకాలేదు. అంతా నిశ్శబ్దం!

"అబ్బ! ఎంతహీట్ గా వుంది. వేసవికాలం ప్రారంభమైంది కాబోలు. ఈ వెధవ ట్రైనుకూడా మందంగా నడుస్తూంది." అంటూ నిశ్శబ్దాన్ని చీల్చివేశాడు.

ఇతని మాటలు వినగానే నేనా ముదుసలి వైపు చూశాను ..తానేమైనా సమాధాన మిస్తాడేమోనని—కానీ, అబ్బే' ఆ ఘటం యొక్క వాలకంచూస్తే జవాబిచ్చేటట్లు లేదు. ఇక జవాబివ్వడం నావంతు అనుకుని నేనందుకున్నాను— "నిజమే! చీకటికొంపలో కూర్చున్నట్టు ఇట్లా కూర్చోవాల్సొచ్చింది!''

"అసలీ ప్రపంచమంతా చీకటి. ఒక్క కంపార్టుమెంటే అనడమెందుకు?" అని ఊరుకుంటాడేమో అనుకున్నా కానీ మళ్ళీ అన్నాడు కొద్ది ఆశ్చర్యంతో—"ఆఁ! అన్నట్లు మరచాను మన పేర్లు ఒకసారి ఒకళ్ళకొకళ్లు తెలియజేయడం మంచిది మీపేరు?" అన్నాడు పేరుచెప్పాను.

"నా పేరు సూర్య మోహన్! నేను మామూలీ ప్రయాణీకుణ్ణే! విజ్ఞాన కోసం దే శ సం చా ర ం చేస్తున్నా." అంటూ చిన్న చిరునవ్వు నవ్వాడు.

నేనా ముదుసలివైపు చూశాను. తన పేరు చెప్తాడేమోనని. కానీ లాభంలేకపోయింది. అతను మాయిద్దరికి సంపూర్తిగా వ్యతిరేకమూర్తి. తను తన జేబులోంచి మనీపర్సుతీసి, విప్పి పూరికే దెబ్బేసుకున్నాడు సూర్యమోహన్ ఇదిచూపి నాలో "వాడు పిసినారి. నూరురూపాయలనోటు ముద్దెట్టుకుంటున్నాడు'' అని నవ్వాడు. సూర్యమోహన్ చెప్పిందాంట్లో అబద్ధమేమీ లేదని నేను మౌనముద్ర .

"ప్రపంచం గ్రుడ్డిదని చెప్పడంలో అబద్ధమేమీ లేదు." అంటూ సూర్యమోహన్ సంభాషణకు లంకించుకున్నాడు—"పూర్తిగా పాడైంది వెధవ ప్రపంచం! ప్రతివిషయంలోనూ, ప్రతి వ్యక్తిలోనూ ఏదో లోసుగుంటున్నది. మానవ జన దేవుడు పొరపాట్లలో మొదటిది! దేవుడు వెర్రి వెధవ! కాకపోతే ఇలాంటి పిసినారి వెధవల్ని, దొంగవెధవల్ని సృష్టించమన్నదెవరు? అంటూ వేదాంతం చెప్పుకుపోయాడు. అన్నీ నేను బుద్ధిగా చక్కగా వింటూ తలూపాను. అంగీకార చిహ్నంగా—

ఇంతలో ఆ ముదుసలి పర్సును ప్రక్కనే పెనిట్లేగుర్రపెట్టి నిద్రపోతున్నాడు. ఎండవేడిమి

గ్గి అస్తమిస్తున్న సూర్యుని లేతకిరణాలు కిటికీ లొంచి. కంపార్టుమెంటులోకి ప్రసరిస్తున్నాయ్. రైలు రయంగా పరుగిడుతోంది.

"డబ్బుకంటే విలువైనది ఈ ప్రపంచంలో మరొకటి లేనట్లుంది," సూర్యమోహన్ సంభాషణ ప్రారంభించాడు—"అయినా ఇంకా చూడండి ఆ పిసినారి తన పర్సుమీద ఎట్లా చెయ్యివేశాడో! మనం, ఈ బుద్ధిలేని మానవులం ఎప్పుడూ మంచి వాళ్ళం కానేరం. నూటికి తొంభైతొమ్మండుగురు ప్రపంచంలో వెర్రివెధవలున్నారంటే ఆశ్చర్యమేముంది?" అన్నాడు.

నేనీ మాటలకి జవాబు చెప్పేలోగా మళ్ళీ సూర్యమోహన్ అన్నాడు—"ఆఁ! ప్రకాష్‌గారూ, నేనొక మంచి ఎత్తువేశాను మనం ఆపర్సుతీసి దాచేద్దాం. తనులేచి ఏంచేస్తాడో చూద్దాం!"

నేను సూర్యమోహన్ చెప్పినదానికి అంగీకరిస్తూ, నేనే ఆ పర్సును తీసి చూద్దామనుకున్నా, కానీ నాకన్నా ముందుగానే సూర్యమోహన్ చేతిలోకి ప్రవేశించింది.

అప్పటికప్పుడే నాకళ్ళు మూతలు పడుతున్నాయ్. నిద్రాదేవి బంధించ యత్నిస్తోంది. "అయ్యో! ఓ గడియ పడుకుంటానండీ! చాలా గాఢంగా నిద్ర వస్తోంది" అన్నాను. సూర్యమోహన్ చిన్న చిరునవ్వు నవ్వాడు. అతను నిజంగా నవ్వాడా లేక నేనే అట్లా అనుకుని పొరపాటు పడ్డానా?

ఒక్క ఘనమైన కునుకుతీశాను. కళ్ళు నులుపుకుంటూ విప్పాను. అయ్యో మహేశ్వరా! సూర్యమోహన్ ఏమయ్యాడు? గాభరా పడిపోయాను. అప్పటికప్పుడే ఆ ముసలి లేచివున్నాడు. అతను నెమ్మదిగా అడిగాడు—"నాయనా! నా మనీపర్సు ఇక్కడెక్కడైనా గాని చూశావా? పోయినట్లుంది!"

నాశరీరంలో రక్తపు చుక్కలేదు. కొయ్యబారిపోయాను. సూర్యమోహన్, ఆ మరానా దొంగ, ఆ వేదాంతాలు చెప్పినదొంగ ఆ పర్సును అపహరించాడు!! కొంపతీసి ఆ ముసలాడు దొంగతనం నామీదపెట్టి నను రాలగొడతాడనుకున్నాను.

కానీ. అతనొక నెమ్మదైన వ్యక్తి! అతని మాటల ధోరణి వల్లనే తన నెమ్మదితనం వ్యక్తమౌతూంది. భగవాన్ శంకరుడు అతన్ని రక్షించుగాక! హఠాత్తుగా అతనొక చంటిపిల్లాడిలా ఏడవటం మొదలెట్టాడు. అతని వ్యక్తిత్వం, అతని స్వరూపం చూడగానే నాహృదయం కరిగిపోయింది. తన రోదనను ఆపడానికి ప్రయత్నం చేశాను. "మీకే అవసరమున్నా నేను మీ కోరిక నెరవేర్చగలను నేను మీకొక్కవలసినంత ధనసహాయం చేస్తాను. క్షమించండి. మీ పర్సు అపహరించింది నేను కాదు!" అన్నాను.

జాలిగా అతను నావైపొక్కసారి చూశాడు. మళ్ళీఏడవడం మొదలెట్టాడు, కానీ తనువెంటనే నావైపుప్రేమగా చూసి అన్నాడు—

"నాయనా!" అతను అన్నాడు— "నేను డబ్బును చూసి పిసినారిలా ముద్దులుపెట్టుకునే రోజులు గతించిపోయాయి ప్రస్తుతం నేను వృద్ధ జంబుకాన్ని." తను మళ్ళీతన కన్నీరు తుడుచుకుంటూ చెప్పడం మొదలెట్టాడు

'ఆపర్సులో ఏముందో తెలుసా? మూడ్రూపాయల నోటుందని కదూ నీకు సూర్యమోహన్ చెప్పాడు! ఒక్క కానీకూడాలేదు. ఏదీ నాకది పరమేశ్వరుడివ్వందే? కానీ ప్రపంచంలో ఒక అమూల్యమైన వస్తువొక్కటుంది అదే... నా హృదయసీమ!'

శిల్పప్రతిమలా అతనట్లా కుర్చుని విచారంగా ముఖంపెట్టాడు. మళ్ళీఅతను చాలా చిన్నశోక స్వరంతో చెప్పడం మొదలెట్టాడు— "నాఏడేళ్ళ

ముద్దు బిడ్డ మృదుల నన్ను విడిచి విన్నవే ఒకవెలుగుతో కూడిన జగతిలోకి ప్రవేశించింది. ఆమె ఒక్కర్తే నాకీ లోకంలోగల. నాతో సంబంధంగల మహావ్యక్తి!"

అతని మాటలు వింటూ, అతని ముఖవర్చస్సు ను తదేక దీక్షతో పరీక్షిస్తుంటే, నా కండ్లోయి నుండి కన్నీటి బాష్పద్వయం రాలాయ్

పాపం! అతను నాకంటి బిందువు లుతుడుస్తూ అన్నాడు— "ఫర్వాలేదు. దీనికంతటికీ కారకుడివి నీవుకాదు. ఆ ఫోటో పోయిందని నాకుమాత్రం విచారం అనుకున్నావా? నావద్దను మరొక ఫోటోవుంది నాయనా! అది నాహృదయంలోనే వుంది. నా మృదుల నా హృదయంలోనే వుంది. నాహృదయంలోంచి నామృదులను... గజదొంగలైనా సరే అపహరించలేరు!. అపహరించలేరు!! హరహర మహాదేవ్."

ఇంతలో స్టేషనులో బండిఆగింది. అతనుతన సామాను సర్దుకుని "వస్తాబాబూ! పరమశివుడు నిన్నురక్షించుగాక!" అన్నాడు.

అతను స్టేషనుదాటి అవలకెళ్ళి తిన్నగా రోడ్డు మీంచి నడకసాగిస్తున్నాడు. అతను నాకంటికి అపుపించేదాకా, అతన్ని తదేకదృష్టితో చూస్తున్నాను ఇంతలో అతను మాయమయ్యాడు.

మళ్లీ నా కళ్ళనుండి నాలుగు జలబిందువులు రాలాయ్! కళ్ళుమూసుకుని పరమశివుని ప్రార్థించి ధ్యానించాను!

